దమ్మున్న నాయకుడు సీఎం జగన్

- ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్
- స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నాయకులతో సమావేశం
- ఉగాది సందర్భంగా ప్రత్యేక పూజలు


అలయ కమిటీ సభ్యులతో వాసుపల్లి, కార్పొరేటర్ జానకీరామ్


ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న వాసుపల్లి

డాబాగార్డెన్స్ : దమ్మున్న నాయకుడు జగన్.. మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఆయనే ఉంటారని, విశాఖలోనే ఆయన ప్రమాణ స్వీకారం చేస్తారని దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ తెలిపారు. ఆశీల్‌మెట్ట అశోక్‌నగర్‌లో గల తన కార్యాలయంలో మంగళవారం అట్టహాసంగా జరిగిన క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు, సేవా సంఘాల ప్రతినిధులు, క్రిస్టియన్, ముస్లిం, హిందూ మత ప్రతినిధులను ఆయన కలుసుకున్నారు. వారంతా వాసుపల్లికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా మళ్లీ మిమ్మల్ని మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. వారికి ఆయన ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

ముస్లింలతో ఆత్మీయ సమావేశం..
ఉగాది పర్వదినం, పవిత్ర రంజాన్ మాసంలో దక్షిణలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయడం ఖాయమని వాసుపల్లి తెలిపారు. తన కార్యాలయంలో మంగళవారం ముస్లిం మైనార్టీలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న ముస్లిం సోదరులంతా తన వెంటే ఉన్నారని, వారి మద్దతుతో ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధిస్తానన్నారు. నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్, కమల్, ఇబ్రహీం, సిలార్, సలీం, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

వాసుపల్లికి స్వామి వివేకానంద సంస్థ
పాతనగరంలోని 39వ వార్డులో గల స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు మద్దతు కోరుతూ వాసుపల్లి గణేష్‌కుమార్ మంగళవారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా సంస్థ మహిళలు వాసుపల్లికి హారతులు పట్టి స్వాగతం పలికారు. సంస్థ అందిస్తున్న సేవలు విస్తృతం చేయడంలో తన వంతు సహకారం అందిస్తానని వెల్లడించారు. ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని, తనను గెలిపించాలన్నారు. మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఆంజనేయునికి వాసుపల్లి పూజలు..
జీవీఎంసీ 39వ వార్డు లక్ష్మీటాకీస్ జంక్షన్‌లో గల విజయ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఉగాది సంబరాల్లో వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఇల్లా రాజు ఆహ్వానం మేరకు ఆంజనేయస్వామిని దర్శించుకుని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

దుర్గాలమ్మకు వాసుపల్లి ప్రత్యేక పూజలు..
జీవీఎంసీ 39వ వార్డు ఫెర్రీరోడ్డులో వెలసిన దుర్గాలమ్మ వార్షికోత్సవంలో వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నా జానకీరామ్, ఆలయ కమిటీ సభ్యులు సూరాడ నూకాలు, అప్పన్న, శ్రీను, నాగల సతీష్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.


వాసుపల్లికి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ మేరీజోన్స్ తదితరులు


వాసుపల్లితో మాట్లాడుతున్న వివేకానంద సంస్థ అధ్యక్షుడు అప్పారావు


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న వాసుపల్లి

క్లుప్తంగా

స్వర్ణాభరణ అలంకరణలో కనకమహాలక్ష్మి


ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన సిరులతల్లి కనకమహాలక్ష్మి అమ్మవారు

డాబాగార్డెన్స్: క్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని మంగళవారం బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారిని స్వర్ణాభరణాలతో అలంకరించారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అమ్మవారు స్వర్ణాభరణాలు, పట్టుచీరలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా గణపతి పూజ, మండపారాధన నిర్వహించిన అనంతరం ఎస్‌వీఎస్‌ఆర్‌కే ప్రసాద్ పంచాంగం చదివి వినిపించారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి, పంచాంగ పుస్తకాలు వితరణ చేశారు.

సీనియర్ల మద్దతు కోరిన వాసుపల్లి


వంకాయల తాతాజీని కలసిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

అల్లిపురం : సీనియర్ రాజకీయ నాయకులు, శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల తాతాజీ, ఎస్వీటీ గ్రూపు అధినేత సత్యనారాయణలను వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. దక్షిణలో తనకు మద్దతివ్వాలని కోరారు. ఈ మేరకు వారు స్పందిస్తూ కచ్చితంగా తమ మద్దతు వైఎస్సార్‌సీపీకే అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రామానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలకు పూజలు


రేణుక ఎల్లమ్మ గుడిలో ఓటర్ లిస్టులతో కర్రి నీలకంఠం తదితరులు

అల్లిపురం : జీవీఎంసీ 33వ వార్డు బూత్ వారీ ఓటరు లిస్టులకు క్లస్టర్ ఇన్‌చార్జి కర్రి నీలకంఠం ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా పూజలు నిర్వహించారు. కెప్టెన్ రామారావు జంక్షన్‌లో గల రేణుక ఎల్లమ్మ అమ్మ వారి ఆలయంలో మంగళవారం ఉదయం పార్టీ నాయకులు బొడ్డేటి ప్రసాద్, పాల శ్రీహరి రెడ్డి, కొడమంచిలి శ్రీను, ఎల్లంకి చిన్నమ్మలు తదితరులు అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అఖండ విజయం సాధించాలని, జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. జగన్ పాలన వస్తేనే రాష్ట్రం అభివృద్ధిపథాన సాగుతుందని తెలిపారు.

జాతీయ స్థాయిలో దళిత బహుజన పార్టీ పోటీ

డాబాగార్డెన్స్ : దళిత బహుజన పార్టీ (డీబీపీ) సార్వత్రిక ఎన్నికల్లో జాతీయ స్థాయిలో పోటీ చేస్తుందని, దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీం కోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రక్షణ, స్వేచ్ఛ, సోషల్ జస్టిస్ సాధనకు నిజమైన అంబేడ్కర్ రాజకీయ వారసులైన దళిత బహుజన పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. సమావేశంలో పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు బాన్న రమేష్, పీతల కొండలరావు, కోనాల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా సీతారామచంద్రుల పెళ్లి రాట


29వ వార్డు దిబ్బలపాలెంలో స్వామి వారి పెళ్లి రాట వేస్తున్న ముత్తయిదువులు


ప్రసాద్‌గార్డెన్స్ సీతారామ షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద పెళ్లి రాట వేస్తున్న కమిటీ సభ్యులు

డాబాగార్డెన్స్ : మహారాణిపేట దిబ్బలపాలెంలో గత సీతారామచంద్రుల పెళ్లిరాట కార్యక్రమం కనువిందుగా నిర్వహించారు. స్వామి కల్యాణోత్సవంలో భాగంగా మంగళవారం సీతారామ సేవా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. సేవా కమిటీ అధ్యక్షుడు చందక అప్పలరాజు మాట్లాడుతూ ఈ నెల 17న సీతారామ కల్యాణం నిర్వహిస్తామని తెలిపారు. కమిటీ ప్రతినిధులు పసగాడ రామలింగేశ్వరరావు, చందక ప్రభాకరరావు, శ్రీనివాసరావు, సోర్నపూడి సంజీవరావు, లక్ష్మణరావు (డాక్యుమెంట్ రైటర్), పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. అలాగే పాతనగరం కోటవీధి రామాలయం, ఫిషింగ్ హార్బర్ రోడ్డు పెయిన్‌దొరపేట రామాలయం, చెంగల్రావుపేట, ఘోషాస్పత్రి వద్ద సీతారామస్వామి ఆలయం, వన్‌టౌన్ పప్పులవీధి రామాలయం, సూర్యాబాగ్ ఉమా రామలింగేశ్వరాలయం, గొల్లలపాలెం ఉమా రామలింగేశ్వరాలయం, విశ్వనాథ్ రోడ్డులో గల ఓంకార ఆలయం, ప్రకాశరావుపేట రామాలయం, రామజోగిపేటలో గల రామాలయం, 35వ వార్డు ప్రసాద్ గార్డెన్స్‌లో గల సీతారామ షిర్డీ సాయిబాబా మందిరంతో పాటు పలు రామాలయాల్లో శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉగాది సందర్భంగా ఆలయాల్లో పంచాంగ శ్రవణం చేశారు. ప్రసాద్‌గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండా రాజీవ్‌గాంధీ పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం


అన్నప్రసాదం వడ్డిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

మహారాణిపేట : ఉగాది పర్వదినాన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 29వ వార్డులో ఉన్న శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయ మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ బెవర మహేష్, సింగంపల్లి తాతారావు సంయుక్తంగా మంగళవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి వాసుపల్లి ముఖ్య అతిథిగా హాజరై భక్తు లకు అన్న ప్రసాదం వడ్డించారు. ముందుగా ఆయన శ్రీదుర్గాదేవి అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు పీతల వాసు, కనకల ఈశ్వరరావు, కోరాడ సురేష్, తమ్మినేని, శ్రీను, తుపాకుల రమేష్, కనకల రాజు, నేపాల్ రాజు, ఆరుగుల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

దైవానుగ్రహంతోనే రాశుల అనుకూలత


పంచాంగ పఠనం చేస్తున్న వెంకట సూర్యనారాయణమూర్తి

డాబాగార్డెన్స్ : పోలీస్ బ్యారెక్స్ ప్రాంగణంలో గల పాపాహోంలో భారత్ వికాస్ పరిషత్ విశాఖ శాఖ అధ్యక్షుడు పి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించి పంచాంగ పఠనం జరిపారు. పాపాహోం అధ్యక్షుడు డి. సూర్యప్రకాశరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం కాకూరి వెంకట సూర్యనారాయణమూర్తి పంచాంగ పఠనం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దైవానుగ్రహంతోనే రాశులు అనుకూలిస్తాయని, ఆ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. కార్యక్రమంలో రమేష్‌చంద్ జైన్, ఎంవీవీ సత్యనారాయణ, బీవీపీ విశాఖ శాఖ ప్రతినిధులు పి. భాస్కరరావు, జీఎస్వీ మాణిక్యాలరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంపీ రాజశేఖర్, సీహెచ్‌వీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావు సేవలు చిరస్మరణీయం


చంద్ర రాజేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

అల్లిపురం : కమ్యూనిస్ట్ ఉద్యమంలో చంద్ర రాజేశ్వరరావు జాతీయ స్థాయిలో చురుకైన పాత్ర పోషించారని, ఆయన సేవలు చిరస్మరణీయమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన రాజేశ్వరరావు వర్ధంతి సభలో ఆయన పాల్గొన్నారు. ముందుగా రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి కమ్యూనిస్ట్ పార్టీకి చంద్ర కొంతకాలం ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారన్నారు. పార్టీ చీలిక అనంతరం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పని చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.విమల, జీఎస్‌జే అచ్యుతరావు, సీఎస్ క్షేత్రపాల్, ఎంఏ బేగం, పుష్పలత, ఎస్.అప్పన్న, జి.కాసులరెడ్డి, ఎన్.సూరిబాబు, ఎం.శ్రీనివాస్, ఎ.దేముడమ్మ, బి.పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

నవ్వులు కురిపించిన 'చల్ చల్ గుర్రం'

మురళీనగర్: మురళీనగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వాకర్స్ పార్కు ఆవరణలో మంగళవారం సాయంత్రం ఉగాది వేడుకలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. సుసరావు చంద్రశేఖ శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం ఎస్.వి.ఎల్.ఎన్. ప్రసాద్ దర్శకత్వంలో ప్రదర్శించిన ప్రముఖ రచయిత, ప్రఖ్యాత సినీ నటుడు తనికెళ్ల భరణి రచించిన చల్‌చల్ గుర్రం హాస్య నాటిక నవ్వులు కురిపించింది. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పి.చెల్వారాజు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన ఉగాది సంబరాలు

కిటకిటలాడిన దేవాలయాలు


అచ్చియ్యమ్మపేటలో సాయిబాబాను దర్శించుకుంటున్న భక్తులు


విశేష అలంకరణలో శ్రీదేవీ, భూదేవీ సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి


నిరాశ్రయుల వసతిగృహంలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న నిర్వాహకులు


వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు


విశేష అలంకరణలో నీలమ్మ వేపచెట్టు అమ్మవారు


దాతలతో డాక్టర్ రమణమూర్తి


వినాయకునికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్

అల్లిపురం : క్రోధి నామ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మంగళవారం ఉగాది వేడుకలు అంబరాన్నంటాయి. తెల్లవారు జాము నుంచే దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అల్లిపురంలోని వెంకటేశ్వరమెట్టపై వెలసిన ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. అదే విధంగా అలమేలు మంగమ్మ ఆలయం, సూర్యనారాయణస్వామి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, సాయిబాబా దేవాలయాలకు భక్తులు బారులు తీరారు. బల్లిగిరి శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయ అర్చకుడు గొడవర్తి రాఘవాచార్యులు ఆధ్వర్యంలో భక్తుల గోత్రనామాలతో సహస్ర నామాభిషేకాలు చేశారు. ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

నీలమ్మ వేపచెట్టు అమ్మవారి దేవాలయంలో..
అస్సాం గార్డెన్స్‌లో వెలసిన నీలమ్మ వేపచెట్టు అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకుడు జోగారావు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ బోర విజయలక్ష్మి, శ్రీనివాసరెడ్డి దంపతులు భక్తులకు ఉగాది పచ్చడి, పులిహోర ప్రసాదంగా అందజేశారు.

అచ్చియ్యమ్మపేట సాయిబాబా దేవాలయంలో..
శ్రీ షిర్డీ సాయి ధ్యాన మందిరంలో సాయిబాబాను ఆలయ కమిటీ విశేషంగా అలంకరించింది. భక్తుల గోత్ర నామాలతో పూజలు చేపట్టారు. సాయిబాబాను దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు.

శ్రీ శివరామకృష్ణ దేవస్థానంలో..
టూటౌన్ దరి శ్రీ శివరామకృష్ణ దేవస్థానంలో ఆలయ అర్చకుడు భార్గవ శర్మ ఆధ్వర్యంలో చంద్రమౌళీశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

రేణుక యల్లమ్మ ఆలయంలో..
అల్లిపురం : కెప్టెన్ రామారావు జంక్షన్‌లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని కళా ఆస్పత్రి అధినేత డాక్టర్ పీవీ రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేణుక యల్లమ్మ అమ్మవారి వార్షికోత్సవంలో సహాయ సహకారాలు అందించిన దాతలను ఆయన సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కర్రి నీలకంఠం, పంపాన గణేష్, బొడ్డేటి ప్రసాద్, వాసుపల్లి నారాయణ, ఆలయ అర్చకుడు కొడమంచిలి కామేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఏయూటీడీ స్వచ్ఛంద సంస్థలో..
సీతమ్మధార : క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా ద్వారకానగర్ టీఎస్ఆర్ కాంప్లెక్స్‌లోని జీవీఎంసీ ఏయూటీడీ స్వచ్ఛంద సంస్థలో ఉగాది వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

41వ వార్డులో..
కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురంలో వైఎస్సార్‌సీపీ వార్డు కార్యాలయంలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వార్డులోని విద్యా విజయ వినాయగర్ ఆలయంలో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, జేసీఎస్ మండల క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ వినాయకునికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

సంగీత సమితి ప్రారంభం

సీతంపేట: ఐవీఎల్ శాస్త్రి సంగీత సమితి పేరిట నూతన సంగీత సంస్థ శంకరమఠంలో ప్రముఖుల సమక్షంలో ఘనంగా ప్రారంభమైంది. కళాభారతి కార్యదర్శి డాక్టర్ జి.ఆర్.కె.ప్రసాద్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో సంగీత జనకులం స్థాపించి తద్వారా శాస్త్రీయ సంగీత వైభవానికి స్వర్గీయ ఐవీఎల్ శాస్త్రి చేసిన మహోన్నత సేవలను కొనియాడారు. శంకరమఠం అధ్యక్షుడు డాక్టర్ టి.రవిరాజు, ఐ.రామచంద్రమూర్తి, వెంకటరావు పాల్గొన్నారు.

వలంటీర్లకు బాబు క్షమాపణ చెప్పాలి

మహారాణిపేట : గత నాలుగున్నర సంవత్సరాలుగా వలంటీర్లను నోటికొచ్చినట్లు మాట్లాడిన చంద్రబాబు రూ. 5 వేల గౌరవ వేతనాన్ని రూ. 10 వేలకు పెంచుతానని బూటకపు ప్రకటనలు చేస్తే నమ్మడానికి వలంటీర్లు సిద్ధంగా లేరని జన జాగరణ సమితి రాష్ట్ర కన్వీనర్ వాసు అన్నారు. వలంటీర్ల ద్వారా జరుగుతున్న పెన్షన్ పంపిణీని చంద్రబాబు అడ్డుకోవడం వల్ల ఆ పార్టీపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయన్నారు. పెన్షన్‌దారులు టీడీపీపై తిరుగుబాటు చేస్తున్నారని అన్నారు. దీంతో వలంటీర్ వ్యవస్థను వ్యతిరేకిస్తే నామరూపాలు లేకుండా పోతామని అర్థమై యూటర్న్ తీసుకున్నారని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. వలంటీర్ల ఆత్మగౌరవం దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

మహారాణిపేట : ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. శ్రీ వెంకటేశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో 29వ వార్డు ఆంథోనీనగర్‌లోని సెయింట్ ఆంథోనీ పాఠశాల సమీపంలో మంగళవారం వాసుపల్లి చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. ముందుగా వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పీతల వాసు సమక్షంలో ట్రస్టీ వాకాడ రాధ వాసుపల్లిని సత్కరించి శ్రీవారు, అలమేలు మంగమ్మ చిత్రపటం అందజేశారు. నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ కనకల ఈశ్వర్, కోరాడ సురేష్, బెవర మహేశ్, తమ్మినేని శ్రీనివాస్, అరుగుల రాజు, కుమార్, నడుపూరి రాజు, కనకల రాజు, సారిపిల్లి శివ శంకర్ యాదవ్, తుపాకుల రమేష్, సింగంపల్లి తాతారావు, గుమ్మడి మౌళి, వడ్డాది శివ, ఎస్వీఆర్ మూర్తి, కిలాని మురళి తదితరులు పాల్గొన్నారు.